RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శనివారం | 16 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 296 | పేజీలు : 4 | వెల : 5/-

## కర్నాటక మాజీ సీఎంపై లైంగిక వేధింపుల ఆరోపణలు



3లో

# కమలంలో వలస నేతలకే పెద్ద పీట...

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
భారతీయ జనతా పార్టీ బుధవారం రాత్రి విడుదల చేసిన రెండో జాబితాలో ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలకే టికెట్లు ఖరారు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు సంపాదించి మూడో సారి నరేంద్రమోదీని ప్రధాన మంత్రిని చేయాలనే లక్ష్యంతో కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మూడు రోజుల క్రితం పార్టీలో చేరిన నలుగురు నేతలకు బీజేపీ టికెట్లు ఇచ్చారు. దీనిపై గత కొంత కాలంగా బీజేపీలో పనిచేస్తున్న సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇది సహజమే.మొదటి జాబితాలోనూ ఫిరాయింపు దార్లకే పెద్ద పీట వేశారు. రెండో జాబితా అంతే. ఇక మూడో జాబితాలో రాబోయే రెండు సీట్లు ఫిరాయింపు నేతలకే ఇవ్వడం ఖాయం.



తెలంగాణలో బలపడ్డామంటున్న బీజేపీకి బలమైన అభ్యర్థులు లేరా ? ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, మాజీ ఎంపీ గొడం నగేష్ ను బీఆర్ఎస్ పార్టీ నుంచి రప్పించి కాషాయం కండువా కప్పిన మూడు రోజుల్లోనే టికెట్టు ఇచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న బీజేపీ గోండు వర్గానికి చెందిన గొడం నగేష్ ను బరిలోకి దించడం ద్వారా విజయం సాధించాలని అనుకుంది. ఆదిలాబాద్ బీజేపీ టికెట్టు ఆశించిన సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావు, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ లు తీవ్ర అసంతృప్తి జ్వాలలతో రగులుతున్నారు. పార్టీలో ఉన్న తమను కాదని బీఆర్ఎస్ పార్టీ నేతకే టికెట్టిస్తారా అని వారు మండిపడుతున్నారు. పార్టీకి ఎవరూ లేని సమయంలో

మిగతా 2వ పేజీలో...

# కవితక్క అరెస్ట్

- ఢిల్లీ లిక్కర్ కేసులో అవినీతి ఆరోపణలు
- అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు
- ఉదయం 4 గంటలపాటు ఇంట్లో సోదాలు
- 10 మంది బృందం ప్రత్యేక తనిఖీలు
- పలు కీలకమైన పత్రాలు స్వాధీనం
- సాయంత్రం అరెస్ట్ నోటీసు అందజేత
- ఢిల్లీ ఈడీ కార్యాలయానికి తరలింపు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. శుక్రవారం నాడు ఈడీ, ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాల అనంతరం కవితకు అరెస్ట్ నోటీసు లిచ్చిన ఈడీ.. అదుపులోనికి తీసుకుంది. ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన 10 మంది ఈడీ అధికారులు ఢిల్లీ లిక్కర్ కేసులో.. కవిత ఇంట్లో సుమారు 4 గంటలపాటు సోదాలు నిర్వహించారు. పలు కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను అరెస్ట్ చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చిన 10 మంది అధికారుల బృందం ఈ సోదాలు చేస్తోంది. ఐటీ, ఈడీ అధికారులతో కలిసి జాయింట్‌గా.. మొత్తం నాలుగు టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు కవిత నివాసం ముందు భారీగా పోలీసులు మోహరించారు. దాడుల నేపథ్యంలో కవిత ఇంట్లోకి ఎవరినీ అనుమతించడం లేదు. బిఆర్ఎస్ లీగల్ కన్వీనర్ సోమ భరత్, లాయర్లు కవిత నివాసానికి చేరుకున్నారు. న్యాయవాదులను కూడా లోపలికి అనుమతించబోమని ఈడీ అధికారులు చెప్పినట్లు

మిగతా 2వ పేజీలో...

### ఏడాది తర్వాత

ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాది గ్యాప్ తర్వాత ఎమ్మెల్సీ కవితకు ఫిబ్రవరి నెలలో సీబీఐ నోటీసులు ఇచ్చింది. 2022 డిసెంబర్‌లో కవిత నివాసంలోనే స్టేట్‌మెంట్ తీసుకున్న సీబీఐ.. గత ఫిబ్రవరి 26న ఢిల్లీకి రావాలని, తమ ఎదుట

మిగతా 2వ పేజీలో...



## బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండు-స్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. మరో నాలుగు స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇక బీఎస్పీ హైదరాబాద్, నాగర్‌కర్నూల్ స్థానాలు దక్కాయి. నాగర్‌కర్నూల్ నుంచి బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేయనుండగా, హైదరాబాద్ స్థానానికి ఆ పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయాల్సి ఉంది. ఈ రెండు స్థానాల్లో బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు. కాగా, ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. వంద రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు బీఆర్ఎస్, బీఎస్పీ నేతలు. రుణమాఫీని అటకెక్కించిందని... రుతుభరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి పథకాల ఊసెత్తడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భర్తీచేసిన 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు బీఆర్ఎస్‌నేతలు. సాగునీళ్లు ఆగిపోయాయని.. తాగు నీళ్లకు కరువొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదన్న బీఆర్ఎస్ నేతలు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమవుతుందని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధ ప్రకటనలతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ భీడు భూములతో దర్శనమిస్తుంది. కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లుతున్నారు. అర్ధరాత్రి కరెంటు కోసం రైతులు పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

### సీఎంను కలిసిన దానం, పసునూరి

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
బీఆర్ఎస్‌కు మరో ఎంపీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ పసునూరి దయాకర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. వరంగల్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న పసునూరి, మరోసారి అదే సీటును ఆశించి భంగపడ్డారు. తిరిగి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఇటీవల వరంగల్



నేతలతో సమీక్ష నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. ఎంపీ సీటును కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు

మిగతా 2వ పేజీలో...

# మరి కొన్ని గంటల్లో

### ఎన్నికల షెడ్యూల్

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు :
ఎన్నికల షెడ్యూల్ విడుదలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను శనివారం విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు దీనికి సంబంధించి ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు ట్వీట్ చేసింది. లోక్ సభ ఎన్నికలతో పాటు ఏపీ సహా ఇతర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌భీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను




మిగతా 2వ పేజీలో...


# కలకలం రేపుతున్న ఎలక్టోరల్ బాండ్స్

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
సుప్రీంకోర్టు సంచలన తీర్పు మేరకు తొలిసారిగా కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ డేటాను ఈసీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమర్పించగా ఆ వివరాలను ఎన్నికల సంఘం తమ వెబ్ సైట్‌లో అధికారికంగా ప్రకటించింది. రెండు భాగాలుగా ప్రకటించిన 337 పేజీల డేటా ఆధారంగా 2019 ఏప్రిల్ నుంచి 2024 జనవరి వరకూ 11వేల 671కోట్ల రూపాయల విలువైన ఎన్నికల బాండ్లను వివిధ సంస్థలు, వ్యక్తులు కొనుగోలు చేశాయి. ఏ కంపెనీ ఏ రాజకీయపార్టీకి ఎంత విరాళాలు ఇచ్చింది అనే విషయాన్ని ఈసీ వెల్లడించకపోయినా ఏ కంపెనీ ఎన్ని కోట్ల డబ్బులు పార్టీల కోసం ఇస్తున్నాయో ఓ క్లారిటీ వచ్చింది. జాతీయ పార్టీలైన బీజేపీకి అత్యధికంగా రూ.6,061కోట్లు, కాంగ్రెస్ కోసం రూ.1,422 కోట్ల రూపాయల బాండ్లు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ కంటే ఎక్కువగా తృణమూల్ కోసం రూ.1,610 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేశారు.వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ఏపీలో ఎన్నికల బాండ్ల విరాళాల్లో మొదటి స్థానంలో నిలిచింది. ఆపార్టీకి ఇప్పటివరకూ 337కోట్ల రూపాయలు అధికారికంగా అందాయి. రూ.219కోట్లతో రెండోస్థానంలో టీడీపీ, రూ.21కోట్ల రూపాయల విరాళాలు పొంది జనసేన మూడోస్థానంలో ఉన్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ కు రూ.1,215 కోట్ల విరాళాలు అందాయి.బాండ్లను కొనుగోలు చేసిన కంపెనీల్లో స్టీల్ పారిశ్రామిక దిగ్గజం




లక్ష్మీ మిత్తల్ నుంచి బిలియనీర్ సునీల్ భారతీ మిత్తల్, అనిల్ అగర్వాల్, ఐటీసీ, మహీంద్ర అండ్ మహీంద్ర, తెలుగు రాష్ట్రాల నుంచి ఎదిగిన మేఘా ఇంజినీరింగ్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లాంటి కంపెనీలు ఉన్నాయి. ఇక్కడో ఇంకో సీరియస్ విషయం ఏంటంటే.. అసలు అంతగా పేరులేని ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ అనే సంస్థ దేశంలోనే అత్యధికంగా 1,368కోట్ల రూపాయలు విరాళాలను పొలిటికల్ పార్టీలకు బాండ్ల రూపంలో కొనిపెట్టింది. ఇంతకీ ఈ కంపెనీ వివరాలు ఏంటనేది ఎవరికీ తెలియదు. ఇదో డొల్ల కంపెనీ అనే అనుమానాలతో 2022 మార్చి నుంచి ఈడీ రైడ్స్ కూడా జరుగుతున్నాయి దీని మీద. సో ఈ కంపెనీ 1368కోట్ల రూపాయలు ఏ పార్టీకి ఇచ్చింది ప్రస్తుతానికైతే

మిగతా 3వ పేజీలో...



# మహిపాల్ రెడ్డి సోదరుడు అరెస్ట్..

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
అక్రమ మైనింగ్ ఆరోపణలతో పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని లక్డారం గ్రామంలో సంతోష్ గ్రానైట్ మైనింగ్ పేరుతో ఆయన క్రషర్ కంపెనీలు నిర్వహిస్తున్నారు. పరిమితికి మించి గుట్టల్ని తవ్వేస్తున్నారని.. అనుమతుల గడువు ముగిసినా మైనింగ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మధుసూదన్ పై అక్రమ మైనింగ్, ఛీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి.. క్రషర్లను సీజ్ చేశారు. అయితే, ఆయన్ను తరలిస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన్ను ఆస్పత్రికి తరలిస్తుండగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహిస్తూ పోలీసులను అడ్డుకున్నారు. వారిని నిలువరించిన పోలీసులు మధుసూదన్ ను సంగారెడ్డి తరలించారు. ఆస్పత్రిలోకి వెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు యత్నించగా ప్రధాన ద్వారం మూసేశారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.మరోవైపు, మధుసూదన్ అరెస్ట్ నేపథ్యంలో

మిగతా 3వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బూర్గుపల్లిలో ఉద్రిక్తత..ఘర్షణ



## సీఐకి గాయాలు

మెదక్ – ప్రభాతసూర్యుడు : హావేలి ఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చేపల చెరువు విషయంలో గంగపుత్రులు, ముదిరాజ్ ల మధ్య గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. మత్స శాఖ ఆధ్వర్యంలో గంగ పుత్రులు చెరువులో చేపలు పట్టే క్రమంలో గొడవ మొదలయింది. ముదిరాజ్ వర్గానికి చెందిన వారు చెరువులో చేపలు పట్టేందుకు దిగగా రాజు అనే యువకుడు ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందాడు. దాంతో ముదిరాజులు, గంగపుత్ర వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. నాలుగు ద్విచక్ర వాహనాలని తగలబెట్టారు. ఇరువర్గాలను చెదరగొట్టే సమయంలో పోలీసులపై కొంతమంది రాళ్ళు కట్టెలు విసిరారు. మెదక్ రూరల్ సీఐ కేశవులుకి గాయాలు అయ్యాయి.

# తెలంగాణలో రోడ్లకు రూ.850 కోట్లు

- బండి సంజయ్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.107 కోట్లు విడుదల



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల(అఖీఎఈ) నిధి కింద తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి రూ.850 కోట్లను కేంద్రం ఆమోదం తెలిపిందిత. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించి మొత్తం 31 రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి కమల్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రతిపాదనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 రహదారుల నిర్మాణానికి రూ.107 కోట్లను విడుదల చేసింది. కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల పరిధిలో మొత్తం 57 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసింది. వాటిలో గన్నేరువరం నుండి బెజ్జంకి వరకు మొత్తం 23 కి.మీల పరిధిలోని సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరిస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.32 కోట్లను విడుదల చేశారు. అట్లాగే అంతక్కపేట నుండి కొత్త కొండ వరకు మొత్తం 10 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు విడుదల చేశారు. మల్యాల నుండి నూకపల్లి, రామన్నపేట గ్రామాల మీదుగా కాచపల్లి వరకు మొత్తం 11.7 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేశారు. దీంతోపాటు హుస్నాబాద్ నుండి రామవరం వరకు మొత్తం 11.5 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూన.25 కో ట్లను విడుదల చేయడం గమనార్హం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం సీఆర్ఐఎఫ్ కింద రూ.107 కోట్లను విడుదల చేయడంపట్ల బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్రుతజ&ఝతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, రోడ్ల నిర్మాణం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని బండి సంజయ్ తెలిపారు. తాము పంపిన ప్రతిపాదనలకు పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం సహకరించి ఉంటే రోడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులు వచ్చేవన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే నిధులొస్తాయనడానికి ఇది నిదర్శనమన్నారు.

# 27 నుంచి టెట్‌కు దరఖాస్తులు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష2024 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ మార్చి 14న విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన పేపర్ ప్రకటన మార్చి 15న ప్రచురితమైంది. అయితే టెట్ అర్హతలు, వయో పరిమితి, ఇన్‌ఫర్మేషన్ బులిటిన్‌ను (పూర్థిస్థాయి నోటిఫికేషన్) మార్చి 20 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ సూచించింది. టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 27 నుంచి ప్రారంభంకానుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

### డీఎస్సీ కంటే ముందే టెట్..

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఫిబ్రవరి 29న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి విదితమే. మార్చి 4 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. డీఎస్సీ రాయాలంటే ముందుగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. తాజాగా టెట్ నిర్వహించకపోవడం వల్ల డీఎస్సీ–2024కు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతామని డీఈడీ, బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై స్పందించిన డీఎస్సీ పరీక్షల కంటే ముందుగానే టెట్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు మార్చి 14న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మార్చి 14న టెట్–2024 నోటిఫికేషన్ జారీ చేశారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)లో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయంతో డీఎస్సీ రాసే వారి సంఖ్య భారీగా పెరగనుంది. టెట్‌లో వచ్చిన మార్కులకు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్టు(ఠఖీ)లో 20 శాతం వెయిటేజీ ఇస్తున్నందున దీనికి భారీగా డిమాండ్ ఉంది.

### గతేడాది ఉత్తీర్ణత తక్కువే..

గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన తెలంగాణ పేపర్–1లో 82,489 మంది(36.89%) ఉత్తీర్ణత సాధించగా.. పేపర్–2లో 29,073 మంది(15.30%) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇదే సమయంలో గురుకుల ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ ఇతర పోటీ పరీక్షలు ఉండటంతో పూర్తిస్థాయిలో సన్నద్ధత కాలేకపోయామని, అందువల్లే ఉత్తీర్ణత శాతం తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

### డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగింపు..

### జులై 17 నుంచి పరీక్షలు

ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించడంతోపాటు.. దరఖాస్తు గడువునూ పెంచింది. ఈ మేరకు జులై 17 నుంచి 31 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు విద్యాశాఖ కమిషనర్ వెల్లడించారు. అలాగే ఏప్రిల్ 4 వరకు ఉన్న దరఖాస్తును గడువును జూన్ 20 వరకు పొడిగించామని ప్రకటించారు. తాజాగా టెట్ నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో పొడిగించినట్లు వెల్లడించారు. డీఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తుండటంతో.. కనీసం 10 రోజులపాటు పరీక్షలు జరుగనున్నాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, దగఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

**టీఎస్ టెట్- 2024 షెడ్యూలు**

- టెట్– 2024 నోటిఫికేషన్ వెల్లడి: **14.03.2024.**
- పూర్తిస్థాయి నోటిఫికేషన్ అందుబాటులో: **20.03.2024.**
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: **27.03.2024.**
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: **10.04.2024.**
- టెట్–2024 పరీక్ష నిర్వహణ: **20.05.2024 - 03.06.2024.**

# కవితక్క అరెస్ట్



మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు.. పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకున్నారు. పార్లమెం ట్ ఎన్నికల ముందు ఈ సోదాలతో బీఆర్ఎస్‌లో ఒకింత ఆందో ళన మొద లైంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నిందితురాలు ఉన్న విషయం తెలిసిందే. పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ ఈ మధ్య హాజరుకాలేదు.గత పదేళ్ల ఆర్థిక లావాదే వీలపై ఈడీ వివరాలు సేకరిస్తున్నది. కవిత, ఆమె సహాయకుల సెల్‌ఫోన్స్‌ను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కవితతో పాటు ఆమె భర్త వ్యాపారాలపై ఈడీ ఆరా తీస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈడీ విచారణపై కవిత సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. తనపై చర్యలు తీసుకోకుండా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలన్న కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ గ్యాప్‌లోనే కవిత ఇంటిపై ఐటీ, ఈడీ రెండు దర్యాప్తు సంస్థలు జాయింట్ సోదాలు చేయడం గమనార్హం.

# ఏడాది తర్వాత

మొదటిపేజీ తరువాయి..

విచారణకు రావాలంటూ నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో కవితను నిందితురాలిగా చేర్చి 41–ం కింద నోటీసులు ఇచ్చింది సీబీఐ. లిక్కర్ కేసులో కీలక నిందితులు అప్రూవర్లుగా మారడంతో.. వారి స్టేట్మెంట్స్ ఆధారంగా కవితకు నోటీసులు జారీ చేసింది సీబీఐ. ఇదే కేసులో ఇప్పటికే కవితను ఈడీ కూడా విచారించింది. ఈడీ సోదాలపై కవిత లాయర్ సోమా భరత్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు ఎలాంటి చర్యలు ఉండవన్న ఈడీ.. సోదాలు చేయడం సరికాదన్నారు. కోర్టులో కేసు ఉండగా సడెన్‌గా ఎందుకీ సోదాలని ఆయన ప్రశ్నించారు. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకుంటున్నారు. ఈడీ దాడులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నాకు దిగారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.2022 జులైలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. దాదాపు 5 నెలల తర్వాత మొదటిసారిగా 2022 డిసెంబర్ 11న కవితను ఇంట్లోనే విచారించింది అఃఎ. లిక్కర్ స్కామ్‌లో అఖీఖఅ 160 కింద 7 గంటల పాటు ప్రశ్నించారు సీబీఐ అధికారులు. ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి సౌత్ గ్రూప్‌కు కవిత నేతృత్వం వహించారనేది ప్రధాన ఆరోపణ.2022 మార్చి 11న మొదటిసారిగా ఈడీ విచారణకు హాజరైయ్యారు కవిత. ఆ తర్వాత 16, 20, 21 తేదీల్లో కూడా ఢిల్లీలో కవితను విచారించారు ఈడీ అధికారులు. ఆ సమయంలోనే తన 8 ఫోన్లను ఈడీ అధికారులకు అందజేశారు కవిత. ఆ తర్వాత ఛార్జ్‌షీట్‌లో కవిత పేరును ప్రస్తావించింది ఈడీ, సీబీఐ. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ 50 కింద ఈడీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. జనవరి 5న కవితకు మళ్లీ ఈడీ నోటీసులు ఇచ్చింది.అయితే మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి ప్రశ్నించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు కవిత. తనపై ఎలాంటి బలవంతపు చర్యలను ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కవిత కోరారు. ఈ పిటిషన్‌ను ఇవాళ విచారించిన సుప్రీంకోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గత నెల 21న కవితకు అఃఎ సమన్లు జారీ చేసింది. గత నెల 26న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో కవితను నిందితురాలిగా చేర్చి 41–ం కింద నోటీసులు ఇచ్చింది సీబీఐ. సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉండగా.. తాను విచారణకు రాలేనని సీబీఐకి లేఖ రాశారు కవిత.ఇప్పటివరకు ఈ కేసులో దినేష్ ఆరోరా, గోరుంట్ల బుచ్చిబాబు, అరుణ్ రామచంద్ర పిళ్ళై, మాగుంట రాఘవ అప్రూవర్లుగా మారారు. ఇదే కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను ఈడీ అరెస్ట్ చేసింది.

# కమలంలో వలస నేతలకే పెద్ద పీట...

మొదటిపేజీ తరువాయి..



బీజేపీలో చేరి పోటీ చేసి.. ఎంపీగా గెలిచానని సోయం బాపూరావు అంటున్నారు. పార్టీలో తనకు అవమానం జరిగిందని.. పార్టీ మారిపోవడానికి సిద్ధమని ఆయన అంటున్నారు. మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడ్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ ను బీజేపీ బరిలోకి దించింది. ఇటీవల వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి సీతారాం నాయక్ ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఢిల్లీకి పిలిపించి ఆయనకు కేంద్ర నేతలతో కాషాయ కండువా కప్పి ఎన్నికల బరిలోకి దించారు. మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డిని నల్గొండ ఎంపీ బరిలో దించారు. బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సైదిరెడ్డి కమలం పార్టీలో చేరిన మూడు రోజులకే టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ మొదటి జాబితాలోనూ బీఆర్ఎస్ అభ్యర్థులు .. బీజేపీ అభ్యర్థులుగా ఎంపీ ఎన్నికల్లో బరిలోకి దించారు. మొదటి జాబితా ప్రకటించడానికి ముందు నాగర్ కర్నూలు ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరిపోయారు. వారికి టిక్కెట్లు ఇచ్చేశారు. పోతుగంటి రాములు కుమారుడికి చాన్సిచ్చారు. ప్పటికే 9 మంది అభ్యర్థులను మొదటి జాబితాలో ప్రకటించింది. నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్, మల్కాజిగి నుంచి ఈటల రాజేందర్, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, హైదరాబాద్ నుంచి మాధవి లత , జహీరాబాద్ నుంచి బీబీ పాటిల్, నాగర్ కర్నూలు నుంచి భరత్, చెవేళ్ల నుంచి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తారు. ఇందులో బండి సంజయ్ , కిషన్ రెడ్డి మాత్రమే బీజేపీని అంటి పెట్టుకుని ఉన్నారు. మిగతా అంతా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే. రెండో జాబితాతో కలిసి మొత్తం తెలంగాణలో పదిహేను స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు అయింది. ఇంకా రెండు స్థానాలు పెండింగ్ లో ఉన్నాయి. ఒకటి ఖమ్మం నియోజకవర్గం కాగా.. మరొకటి వరంగల్ నియోజకవర్గం. ఈ రెండింటిలోనూ ఫిరాయింపు దార్లకే చాన్సివ్వనున్నారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. సొంత పార్టీ నేతలకు పెద్దగా బలం లేకపోవడంతో ఇతర పార్టీల నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. రెండు రోజుల కిందట జలగం వెంకట్రావు పార్టీలో చేరారు. అయితే ఆయనకు టిక్కెట్ ప్రకటించలేదు. మరో కీలక నేత కూడా బీజేపీ తరపున పోటీకి సిద్ధమయ్యారన్న ప్రచారం జరుగుతోంది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ప్రచారంలో ఉంది. అంటే ఆ రెండు సీట్లు కూడా ఫిరాయిపు దారులకే ఇస్తున్నారు.

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

మొదటిపేజీ తరువాయి..

కేటాయించారు.తనకు మరోసారి వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరినప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోవడంపై పసునూరి దయాకర్ అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. దీంతో ఆయన బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమనే చర్చ జరుగుతోంది.

### దానం నాగేందర్ ఘర్ వాపసీ

బీఆర్ఎస్ పార్టీ నేతలు పక్కచూపులు చూస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందే? గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు తప్ప అందరూ కాంగ్రెస్ లో చేరిపోయేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారన్న ప్రచారం ఊపందుకుంటోంది. ఈ క్రమంలో మాజీ మంత్రి దానం నాగేందర్ పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ సహా సీనియర్ కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. అధికారం లేకపోతే? హైదరాబాద్ లో చిన్న పని కూడా చేయించలేమని దానం భావిస్తున్నారని ?ంటున్నారు. దానం బీఆర్ఎస్ లో పుట్టి పెరగలేదు. ఆయన ఉద్యమకారులను వెంటపడిన రోజులు ఉన్నాయి. కాంగ్రెస్, టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ ఆయన పయనం సాగుతోంది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇచ్చే చాన్సులు కనిపిస్తున్నాయి.దానం నాగేందర్ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన హైదరాబాద్ మొత్తం చక్రం తిప్పారు. మంత్రిగా ఆయన చెబితే అది జరిగేది.

# మరి కొన్ని గంటల్లో

మొదటిపేజీ తరువాయి..




ఇటీవల నియమించగా.. వీరు శుక్రవారం ఉదయం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈసీ వారికి అభినందనలు తెలియజేశారు. కాగా, ఇటీవల అరుణ్ గోయల్, అనూప్ చంద్ర పాండే రాజీనామాతో కమిషనర్ల పోస్టులు ఖాళీ అయ్యాయి. దీంతో ఎన్నికల కమిషనర్ల నియామకానికి కేంద్రం ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని నియమించింది. అనంతరం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్‌కి చెందిన సుఖ్‌భీర్ సింగ్ సంధుని ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆరుగురి పేర్ల పరిశీలన అనంతరం వీరిని ఎంపిక చేయగా.. వెను వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీరి నియామకానికి ఆమోద ముద్ర వేశారు.ప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదల కానుంది..లోక్‌సభతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలను నిర్వహించేందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది.. ఇటీవల దేశంలోని పలు రాష్ట్రాల్లో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం టీమ్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించింది. మొత్తం 7 విడతల్లో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ పోల్స్ జరిగే అవకాశమున్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ ఉన్నాయి..

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బీజేపీ పగటి కలలు కంటోంది



**కాంగ్రెస్ నేత మల్లు రవి**

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో ప్రజలు తెలంగాణ మోడల్ పాలన కావాలని కోరుకుంటున్నారు. తెలంగాణ మోడల్ అంటే ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, కులసంఘాలకు కార్పొరేషన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు. బీజేపీ నాయకులు చెప్పినట్లుగా గుజరాత్ మోడల్ పాలన కోరుకోట్లేదు. తెలంగాణ లో ప్రజలు 200 ఉచిత యూనిట్ల కరెంట్,10లక్షల భీమా, ఇందిరమ్మ ఇండ్లుచ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. బీజేపీ గొబ్బెల్ ప్రచారం చేస్తోంది. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు గా. తెలంగాణ ప్రజలను మెప్పించడం చేతకాక బీజేపీ నాయకులు మీడియాలో మాట్లాడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తామని పగటి కలలు కంటుంది. 2019 లో గెలిచిన 4 సీట్లు కూడా గెలవదు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు. అన్ని సీట్లు కాంగ్రెస్ గెలుస్తుంది. దేశంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని అన్నారు.

# బేకార్ దొంగలు!

- ఢిల్లీలో పావుగంటకో కారు మాయం
- కార్ల చోరీల్లో హస్తిన మొదటి స్థానం
- మంగళ, గురు, ఆదివారాల్లో అధికం
- ఫోర్త్ ప్లేస్‌లో హైదరాబాద్ నగరం



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** వాహనాల చోరీకి సంబంధించిన సంఘటనలు ప్రతిరోజూ వినిపిస్తున్నాయి. అయితే ఇటీవలి నివేదిక కొన్ని షాకింగ్ విషయాలు వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీ దొంగలకు అత్యంత ఇష్టమైన నగరమని, అందుకే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ప్రతి 14 నిమిషా లకు ఒక కారు దొంగిలించబడుతుందని ఈ నివేదికలో చెప్పబడింది. ఇది కాకుండా మంగళ, ఆది, గురువారాల్లో వాహనాలు ఎక్కువగా చోరీకి గురవుతున్నాయని తెలిసింది. మిగిలిన రోజుల్లో ఏ కారు చోరీకి గురికాలేదని కాదు, ఇతర రోజులతో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే అత్యధిక సంఖ్యలో వాహనాలు చోరీకి గురయ్యాయి. ఏడు రోజులూ దొంగలు కార్లపై నిఘా ఉంచుతారు. దేశంలో అత్యధికంగా వాహనాలు దొంగిలించబడుతున్న ఐదు నగరాలు ఉన్నాయి. ఈ టాప్ 5 జాబితాలో మొదటి పేరు ఢిల్లీ. చెన్నై రెండో స్థానంలో, బెంగళూరు మూడో స్థానంలో, హైదరాబాద్, ముంబై నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీలోని భజన్‌పురా, షాహదారా, పట్‌పర్‌గంజ్, బదర్‌పూర్ మరియు ఉత్తమ్ నగర్‌లో ప్రజల వాహనాలు ఎక్కువగా దొంగిలించబడుతున్నాయి. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, నిస్సందేహంగా అత్యధిక సంఖ్యలో వాహనాలు చోరీకి గురయ్యే నగరం ఢిల్లీ అయితే మరోవైపు 2022తో పోలిస్తే 2023లో ఢిల్లీలో వాహన దొంగతనాల గ్రాఫ్ పడిపోయింది. ఢిల్లీ నగరంలో 2022లో 56 శాతం వాహనాలు చోరీకి గురికాగా, 2023లో ఈ గ్రాఫ్ 37 శాతానికి తగ్గింది. 2022తో పోలిస్తే 2023లో తక్కువ వాహనాలు దొంగతనం జరగడం విశేషం. అత్యధికంగా దొంగిలించబడిన వాహనాల్లో 47 శాతం మారుతీ సుజుకీ వాహనాలేనని ఒఅఖా నివేదిక వెల్లడించింది. మారుతీ సుజుకీతో పాటు, హ్యుందాయ్ కంపెనీకి చెందిన వాహనాలు కూడా దొంగతనానికి గురికాకుండా నిఘా ఉంచాయి. ఒఅఖా రెండవ దొంగతనం నివేదికలో, అత్యధికంగా దొంగిలించబడిన ఐదు వాహనాల గురించి కూడా ప్రస్తావించబడింది. ఈ టాప్ 5 జాబితాలో మొదటి పేరు మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్. మారుతీ స్విఫ్ట్ రెండో స్థానంలో, హ్యుందాయ్ క్రెటా మూడో స్థానంలో, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నాలుగో స్థానంలో, మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ ఐదో స్థానంలో ఉన్నాయి దొంగల నుండి మీ కారును రక్షించడం చాలా కష్టం, కానీ అసాధ్యం కాదు, మీ వంతుగా కొంచెం జ్ఞానం మీ కారుని కాపాడుతుంది. కారును సేవ్ చేయడానికి, మీరు కారు కోసం కొన్ని భద్రతా గాడ్జెట్‌లను కొనుగోలు చేయాలి. అలారం సిస్టమ్, ఇది కారులో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయబడిన సిస్టమ్. ఎవరైనా కారు గ్లాస్ పగలగొట్టినా లేదా బలవంతంగా కారు తెరిచి కారులో కూర్చోవడానికి ప్రయత్నించినా అలారం మోగడం ప్రారంభమై మీకే తెలుస్తుంది.

# మడత పెట్టి పక్కన పెట్టేశారు..



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** తొమ్మిదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గులాబీ పార్టీ జాతీయ పార్టీగా అవతరించింది. అయితే గత ఎన్నికల ఫలితాలతో డీలా పడింది. జాతీయ పార్టీ మాట దేముడెరుగు.. సొంత రాష్ట్రంలో మనుగడ కోసం ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుందంటే ఎంతలో ఎంత డీలా పడిపోయిందని ప్రత్యేకంగా వేరే చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన ఉద్యమ సంస్థగా తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటయింది. టీఆర్ఎస్ గా తెలంగాణ ప్రజల నోళ్లలో నానింది. కారు గుర్తును ఒకటి కాదు.. రెండు సార్లు గెలిపించి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేశారు జనం. తెలంగాణ రాష్ట్రం ఆయన వల్లనే సాధ్యమయిందన్న నమ్మకంతోనే జనం గులాబీ పార్టీ వైపు మొగ్గుచూపారు. ఎవరు చెప్పారో.. తెలీదు.. పేరు మారిస్తే మూడోసారి విజయం ఖాయమని చెప్పారేమో కూడా తెలియదు. కేసీఆర్ మస్కిష్కంలో పుట్టిన ఆలోచన అని కూడా చెప్పలేం. ఇలా కారణాలేవైనా టీఆర్ఎస్ ను ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ గా మార్చి పడేశాడు పెద్దాయన. తనను తప్ప మరెవ్వరినీ ప్రజలు ఆదరించరన్న ధైర్యం కావచ్చు. అందుకే టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా తీర్చాలని, దేశాన్ని ఉద్ధరించాలని కారు వేసుకుని బయలుదేరారు సారు. ప్రధానంగా ఒడిశా, మహారాష్ట్రలపైనే ఆయన ఎక్కువ దృష్టి పెట్టారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలపైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో పార్టీ బలోపేతానికి పెద్దగా ప్రయత్నించలేదనే చెప్పాల్సి ఉంటుంది. అయితే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలయింది. ఆ తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. గతంలో పొత్తుల ఊసే ఎత్తని కేసీఆర్ ఈసారి తెలంగాణలో ఎక్కువ స్థానాలను సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కమ్యునిస్టులతో ఉప ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న కేసీఆర్ సాధారణ ఎన్నికల్లో మాత్రం ఒంటరిగానే బరిలోకి దిగారు. గేరు మార్చుదామనుకున్న గులాబీ బాస్‌కు ఫస్ట్ గేర్ నుంచి ముందుకు పడలేదు. దీంతో కేసీఆర్ అధికారానికి దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన బీఆర్ఎస్‌ను ఏపీ రాష్ట్రాల్లో పోటీ చేయించాలన్న దానిపై ఇంత వరకూ స్పష్టత రాలేదు. మహారాష్ట్రలో చాలా సభలు పెట్టి హడావుడి చేసిన కేసీఆర్ ఫలితాల తర్వాత అటువైపు చూడటం మానేశారు. దీంతో కేసీఆర్‌కు మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. తాము పోటీ చేయాలా? వద్దా? చెప్పాలంటూ వారు అల్టిమేటం ఇస్తున్నారు. బీఆర్ఎస్ వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయి. నిధుల కొరత లేకపోవడంతో పోటీ చేసి తాము కూడా రాజకీయాల్లో సత్తా చాటాలని భావించి అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో చేరిన నేతలు ఇప్పుడు డైలమాలో పడ్డారు. ఒడిశా బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలందరూ రాజీనామా చేసేశారు. ఏపీలోనూ అంతే పరిస్థితి. ఇక మహారాష్ట్రలో కూడా తమ సంగతి ఏందో చెప్పాలంటూ నిలదీయడం ప్రారంభమయింది. మరి జాతీయ పార్టీగా ప్రకటించుకున్న కేసీఆర్ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఏపీ రాష్ట్రాల్లో పోటీ చేస్తారు? కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమవుతారా? అన్నది మరికొద్ది రోజుల్లోనే తెలియనుంది.



## యడియూరప్పపై లైంగిక వేధింపుల ఆరోపణలు

### పోక్సో యాక్ట్ కింద కేసు

**బెంగళూరు - ప్రభాతసూర్యుడు :** బిజెపి సీనియర్ నేత, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో లోక్ సభ ఎన్నికల సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. 17 ఏళ్ల బాలికపై ఆయన లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదులు రావడంతో యడియూరప్పపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. తనని మోసం చేశారని బాధితురాలు కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. యడియూరప్ప తన కూతురును గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. నెల రోజుల తరువాత బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం పోలీసులు ఆయనపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆరోపణలపై ఇప్పటివరకు యడియూరప్ప కానీ, ఆయన కుటుంబ సభ్యులు స్పందించలేదు. ఆయన కార్యాలయం ఈ ఆరోపణలను ఖండించింది. ఆ కుటుంబం ఇప్పటివరకు 53 ఫిర్యాదులు చేశారంటూ ఆ జాబితాను ఆయన కార్యాలయం పేర్కొంది. గతంలో పలువరిపై ఆరోపణలు చేశారని వివరించింది. కర్నాటక రాష్ట్రానికి ఆయన నాలుగు సార్లు సిఎంగా సేవలందించారు. బిజెపి అధ్యక్షుడిగా రాష్ట్రానికి ఉన్నారు. బిజెపి అధిష్టానం ఆయన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి తొలగించి ఆయన కుమారుడికి అప్పగించారు. ప్రస్తుతం ఆయన బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా ఉన్నారు.

# కలకలం రేపుతున్న ఎలక్టోరల్ బాండ్స్

మొదటిపేజీ తరువాయి..

సీక్రెట్. ఇప్పటి వరకు ప్రకటించిన డేటాలో ఉన్న కొన్ని కంపెనీలు పాకిస్థాన్ బేస్డ్‌గా నడుస్తున్నాయేన చర్చ సాగుతోంది. ఆ కంపెనీలకు సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం తెలియడం లేదు. మరోవైపు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రూ.162 కోట్లు, స్టీల్ టైకూన్ లక్ష్మి మిత్తల్ సొంతంగా రూ.35 కోట్లు, ఆయన కంపెనీలు మరో రూ.247 కోట్ల విలువైన బాండ్లు కొన్నాయి. జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్: రూ.123 కోట్లు. బిర్లా కార్బన్ ఇండియా: రూ.105 కోట్ల రూపాయల బాండ్ల కొనుగోలు చేశాయి. . తెలుగు రాష్ట్రాల్లో పేరు పొందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ రాజకీయ పార్టీలకు రూ.966 కోట్ల విరాళం ఇచ్చింది. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఈ ఏడాది జనవరి 11వ తేదీన ఒక్క రోజే రూ.కోటి విలువైన 40 బాండ్లను కొనుగోలు చేసి రూ.40 కోట్ల విరాళం ఇచ్చింది. మరికొన్ని తెలుగు కంపెనీల వివరాలు




**డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్:** రూ.80 కోట్లు
**హెటిరో గ్రూప్:** రూ.60 కోట్లు'
**నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్:** రూ.55 కోట్లు
**దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్:** రూ.55 కోట్లు
**అరబిందో ఫార్మా లిమిటెడ్:** రూ.50 కోట్లు
**రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్:** రూ.45 కోట్లు
**మైహోం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్:** రూ.25 కోట్లు
**భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్:** రూ.10 కోట్లు
**శ్రీచైతన్య స్టూడెంట్స్ మేనేజ్‌మెంట్:** రూ.6 కోట్లు

# సతి కోసం పతి



**మెదక్ - ప్రభాతసూర్యుడు :** మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మొన్నటి వరకు సైలెంట్‌గా ఉన్న జగ్గారెడ్డి ఇప్పుడు సడన్‌గా మెదక్ ఎంపీ సీటు తన భార్య నిర్మలా జగ్గారెడ్డికి ఇవ్వాలని అధిష్టానంను కోరారట. ఇదే విషయంపై నిర్మలా జగ్గారెడ్డి కూడా గాంధీభవన్‌లో మీడియా సమావేశం పెట్టి మరి తన మనసులో మాట చెప్పేశారు. ప్రస్తుతం నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారు. ఇప్పుడు ఆమె పేరు ఆశావహుల లిస్ట్‌లోకి వచ్చి చేరడంతో ఇప్పుడు చర్చ మొత్తం ఆమెకు ఎంపీ సీట్ వస్తుందా లేదా అనే దానికంటే ఆమె తరపున జగ్గారెడ్డి ప్రచారానికి వస్తాడా లేదా అనే టాపిక్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇలా చర్చకు దారి తీసింది జగ్గారెడ్డినే అని అంటున్నారు స్థానిక పార్టీ నేతలు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో సంగారెడ్డి నుండి పోటీ చేసి ఓటమి పాలు అయ్యాక జగ్గారెడ్డి మొత్తం హైదరాబాద్?కే పరిమితం అయ్యారు.ఇక సంగారెడ్డి నియోజకవర్గనికి రాను అని నేరుగా మీడియా ముందే చెప్పేసారు. తాను నియోజకవర్గ పరిధిలోకి రాను కానీ, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాను అని చెప్పారు. అలా చెప్పి మొత్తం హైదరాబాద్‌లోనే ఉంటూ నిత్యం సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉండేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇక ఎంపీ ఎన్నికల్లో సైతం తాను పోటీ చేయను అని చాలా సార్లు చెప్పారు జగ్గారెడ్డి. అసలు ఎంపీ ఎన్నికలపై పెద్ద ఇంట్రెస్ట్ లేదన్నట్లే పలుమార్లు మాట్లాడారు. కానీ ఏం జరిగిందో తెలీదు కానీ సడన్‌గా మెదక్ ఎంపీ టికెట్ తన భార్యకు ఇవ్వాలని ఇటీవలే అధిష్టానం పెద్దలను కలిశారు జగ్గారెడ్డి. పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసాం అని, ఈ సారి ఎంపీ టికెట్ తన భార్య నిర్మాల జగ్గారెడ్డికి ఇవ్వాలని కొరారు. ఇప్పటి వరకు బాగానే ఉంది కానీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి పాలు కాగానే నియోజకవర్గంపై కోపం పెట్టుకొని, అసలు ఇక నియోజకవర్గానికే రాను అని తెగేసి చెప్పిన జగ్గారెడ్డి ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంకి వస్తారా.. రారా అనే చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా మొదలైంది. ఒకవేళ మెదక్ ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ అధిష్టానం నిర్మలా జగ్గారెడ్డికి ఇస్తే, జగ్గారెడ్డి ఆమె తరపున ప్రచారం చేయాలంటే నియోజకవర్గానికి రావాల్సిందే. మరి ఆయానేమో ఇది ఏది ఆలోచించకుండా నియోజకవర్గానికి రాను అని చెప్పారు. ఇప్పుడు దీన్ని ఎలా కవర్ చేస్తారో అనే ఆసక్తి క్యాడర్లో మొదలైంది. మరి జగ్గారెడ్డి చెప్పిన మాట మీద ఉంటారా.. ఆయన స్టైల్లో అప్పుడు ఏదో డైలాగ్‌లో పవర్ కోసం ఆ పదాలు వాడను అని సింపుల్‌గా చెప్పేస్తారా అనేది వేచి చూడాలి.

## 16, 17న టీఎస్ఆర్టీసీ మహాసభలు

**ఖమ్మం - ప్రభాతసూర్యుడు :** ఖమ్మం జిల్లా సీపీఐ కార్యాలయంలో టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ బాబు మాట్లాడారు. 16,17 తేదీల్లో టీఎస్ఆర్టీసీ మహాసభలు నిర్వహిస్తున్నాం, ఈ సభలకు చాలా ప్రాముఖ్యత ఉంది. గత ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ మీద ఉక్కుపాదం మోపారు. ఈ మహా సభల్లో కార్మిక సంఘ సమస్యలు అన్నీ పరిష్కరించబడతాయి. ఈ సభల్లో కొన్ని తీర్మానాలు చేస్తాం. కార్మిక వర్గం గురించి పోరాడేది టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వం లో విలీనం అయ్యింది అని గత ప్రభుత్వం జీఓ జారీ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చి కూడా 100 రోజులు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయలేదు. ఈ ప్రభుత్వం త్వరితగతిన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి. గత ప్రభుత్వం నియంత పోకడకు పోతుందని అనుకున్నాం, ఈ ప్రభుత్వం సైతం టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రమేయం లేకుండానే యాజమాన్యాలతో పే స్కేల్ గురించి చర్చలు జరుపుతోంది. ప్రభుత్వం చెప్తున్నట్లు గా ఆర్టీసీ ఉద్యోగులకు వేతనాలు పెరగలేదు.

# మహిపాల్ రెడ్డి సోదరుడు అరెస్ట్..

మొదటిపేజీ తరువాయి..



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ తీరును ఖండించారు. దేశం మొత్తంలో ఎన్నో క్వారీలున్నాయని.. పూర్తి అనుమతితోనే తమ క్వారీలు నడిపిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. 'ప్రజల మద్దతుతో కింది స్థాయి నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నాం. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు. నా సోదరున్ని అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విషయంపై ప్రజా కోర్టులోనే తేల్చుకుంటాం.' అని స్పష్టం చేశారు.



## రాష్ట్రపతికి ఘన స్వాగతం

**హైదరాబాద్ :** శుక్రవారం నాడు హైదరాబాద్ చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కి శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, సి.ఎస్. శాంతి కుమారి, అధికారులు తదితరులు సాదర స్వాగతం పలికారు.

# అన్ని సీట్లు సాధిస్తాం

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మరోసారి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈసారి బీజేపీ తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించబోతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్లో మజ్లిస్పార్టీని, అసదుద్దీన్ ఒవైసీని ఓడించి బీజేపీ జెండా ఎగురవేస్తాం. పార్లమెంటు ఎన్నికలకు బీజేపీ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వచ్చే ఎన్నికలు ధర్మ యుద్ధం లాంటివి. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. దేశం కోసం, ధర్మకోసం, ప్రజల సంక్షేమం కోసం గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. వచ్చే 5 సంవత్సరాలు మరింత అంకితభావం, సేవాభావంతో పని చేస్తాం. దేశ ప్రజలు కూడా మోదీని మరోసారి ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాం. దేశంలోని అన్ని సామాజికవర్గాల ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మోదీకి ప్రత్యామ్నాయంగా దేశంలో ఏ పార్టీ కూడా సమర్థత కలిగిన వ్యక్తిని ప్రజల ముందు చూపించే పరిస్థితి లేదు. మోదీ నాయకత్వంలో ప్రజలకు మరో 5 సంవత్సరాలు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కొనసాగిస్తాం. వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 సెక్టార్ల ద్వారా దేశంలో పని చేయబోతున్నాం. మహిళలు, యువకులు, రైతులు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం. బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని' ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోరారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## ఆగిపోయిన ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్

హనుమకొండ - ప్రభాతసూర్యుడు :
హనుమకొండ జిల్లా హసన్‌పర్తి సమీపంలో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. ఇంజన్ ఫెయిల్ అవడమే కారణం. హైదరాబాద్ నుండి కాగజ్ నగర్ వెళ్తున్న ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్, గంటకు పైగా రైలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో ఇంజన్ అమర్చేందుకు రైల్వే అధికారులు ప్రయత్నాలు చేసారు. ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. సింగరేణి ట్రైన్‌ను ఆపుకొని ఎక్కి వెళ్లారు.




# సంపాదకీయమ్..

## కార్పొరేట్ క్విడ్ ప్రోకో..

ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో ఎస్బీఐ పిటిషన్ దాఖలు చేస్తే, ఈ పొడగింపు కుదర దంటూ.. మార్చి 12వ తేదిలోపు వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీంతో ఎస్బీఐ ఆ వివరాలను ఈసీకి అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షం ప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థిక వేత్తలు సందేహాలు వ్యక్తం చేయడం ఈ సందర్భంగా మన గుర్తించుకోవాలి. కార్పొరేట్ చందాల పై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే, అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనక ఉండేటటువంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారెంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి,రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. ప్రస్తుతం అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దటం తక్షణావసరం. అందుకే ఓటర్లందరూ విద్యావంత-ులై ఆలోచించాలి. అవినీతికి కళ్లెం పడుతున్న ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి.రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచటం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే, బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనక దాగి ఉండే అవకాశాలు ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే, ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రో కో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసి పూస్తాయని గతంలో ఈ కేసు విచారణ సందర్భంగా ఆయన ఉటంకించారు.నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని 2024 ఫిబ్రవరి 15న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెల్లుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది... కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరో సవరణ రాజ్యాంగబద్ధత గురించి. ఈ రెండు అంశాల్లోనూ కేంద్రానికి ప్రతికూలంగానే కోర్టు తీర్పు వెలువడింది.పౌరులు తమ 'ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగంలోని 19(1 )(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. ఈ తీర్పు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బీఐ ఈ బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్ని బాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బీఐని ఆదేశించింది. అదే విధంగా, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. కానీ దానిని జూన్ 30 వరకు పొడిగించాలని ఎస్బీఐ కోరింది.నిర్దిత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చ వచ్చునని కంపెనీలు చట్టం (2013) లో 182 వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే, 2017 లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమల్లోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బండ్లలో 57 శాతం అంటే, రూ.5,271 కోట్లు బీజేపీకి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గును సూచిస్తుంది.

## బీజేపీ క్విడ్ ప్రోకోకు పాల్పడింది...

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు :
ఎలక్టోరల్ బాండ్స్ కేసు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే ఎస్బీఐపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. అడిగిన విధంగా సరైన వివరాలు ఇవ్వడం లేదని మండి పడుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు గుప్పిస్తోంది. ఎలక్టోరల్ బాండ్స్ పేరు చెప్పి బీజేపీ అవకతవకలకు



పాల్పడిందని,అది ఎక్కడ బయటపడుతుందోనని భయపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. డొల్ల కంపెనీలను రక్షించేందుకు ఇలా పెద్ద ఎత్తున విరాళాలు తీసుకుందని ఆరోపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఈ వివాదంపై తీవ్రంగా స్పందించారు. యునిక్ బాండ్ ఐడీ నంబర్స్ అందరికీ తెలిసేలా వెల్లడించాలని, అప్పుడే నిజానిజాలేంటో బయటపడతాయని డిమాండ్ చేశారు. కావాలనే ఎస్బీఐ ఈ విషయంలో జాప్యం చేస్తోందని, ఎన్నికల వరకూ ఇలాగే సాగదీయాలని చూస్తోందని విమర్శించారు. 2019 నుంచి బీజేపీకి రూ.6 వేల కోట్ల మేర విరాళాల రూపంలో వచ్చాయని వెల్లడించారు. దాదాపు 1,300 సంస్థలు, వ్యక్తులకు ఎస్బీఐ ఎలక్టోరల్ బాండ్స్ విక్రయించిందని తేల్చి చెప్పారు. ఇప్పటికే విడుదలైన వివరాల ఆధారంగా చూస్తే బీజేపీ కచ్చితంగా ఏదో మోసానికి పాల్పడినట్టు అర్థమవుతోందని ఫైర్ అయ్యారు జైరాం రమేశ్. "బీజేపీ ఎలక్టోరల్ బాండ్స్ పేరు చెప్పి క్విడ్ ప్రో కో కి పాల్పడింది. కొన్ని కంపెనీలు బీజేపీకి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చాయి. అలా ఇచ్చిన వెంటనే ఆ సంస్థలకు భారీ లాభాలు వచ్చాయి. ఇదే అనుమానంగా ఉంది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.800 కోట్లు ఇచ్చింది. 2023 ఏప్రిల్‌లో రూ.140 కోట్లు విరాళమిచ్చింది. ఆ తరవాత నెల రోజులకే థానే బోరివల్ ట్విన్ టన్నెల్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్‌ని ఆ కంపెనీకి కట్టబెట్టారు. రూ.14,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్ ఇది"
– జైరాం రమేశ్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ

# పాలనలో రేవంత్ సెంచరీ

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించారు. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారీగా జనం రావడంతో దీన్ని జిల్లాలకు విస్తరించారు. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. అంతేనా ప్రగతి భవన్‌కు జ్యోతిరావ్‌పూలే భవన్‌గా నామకరణం చేశారు. అక్కడే భట్టివిక్రమార్కకు అధికారిక నివాస భవనాలు కేటాయించారు. అక్కడి నుంచి మొదలైన సంచలన నిర్ణయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.
కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో. ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ఈ హామీలను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే దృష్టి పెట్టింది రేవంత్ సర్కారు. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచింది. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. మహిళలంతా ఆటోలు ఇతర రవాణా సర్వీసులు ఎక్కడం మానేశారు. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అదే రోజు ఆరోగ్య శ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.




ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్ధిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసంమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అప్లికేషన్లు తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్ధిదారుల ఎంపిక మొదలు పెట్టారు. రూల్స్ ఫ్రేమ్ చేసి మరో గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. దీని కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉంది. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టింది రేవంత్ సర్కారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి(ని నియమించింది. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. కేంద్రం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన కారణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది. కేంద్రం నుంచి రావాల్సి నిధులు ఇతర ఆర్థిక వనరులపై అవగాహన వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే అధికార ప్రతిక్షాల మధ్య హాట్‌హాట్ డిస్కషన్స్ జరిగాయి. భవిష్యత్‌లో అసెంబ్లీ ఎలా ఉండబోతోందో అనే సినిమాకు ముందే ట్రైలర్ ఇచ్చేశాయి. అధికారంలోకి వచ్చిన మొదటిలోనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు రిలీజ్ చేసింది. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. దీనిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు నడిచాయి. మేడిగడ్డ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వార్ నడిచింది. అక్కడ పిల్లర్లు కుంగాయని చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యేలతో ప్రాజెక్టును సందర్శించింది. జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అనంతరం కొన్ని రోజుల తర్వాత నిజనిర్ధారణ పేరుతో బీఆర్ఎస్ నేతలు కూడా మీడియాను ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లారు. కృష్ణానదిపై ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగింతపై కూడా తెలంగాణలో దుమారం రేగింది. ఈ విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా దీనిపై చర్చ నడిచింది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఈ పరిస్థితులు తలెత్తాయిన ఆరోపించిన బీఆర్ఎస్ నల్గొండలో భారీ బహిరంగ సభను నిర్వహించి... ఇంతలో అప్పగింత నిర్ణయంపై ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సభా తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా స్నేహపూరకంగానే నడుచుకుంటోంది రేవంత్ సర్కారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రేవంత్. ప్రధాని వచ్చిన ప్రతిసారి ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలుకుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రధానిని పెద్దన్నతో పోల్చారు. దీనిపై విమర్శలు వస్తే తన స్టైల్‌లో తిప్పికొట్టారు. ప్రధానమంత్రిని రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుతామని... వాటిని ఇవ్వకుంటే నిలదీయడానికి వెనక్కి తగ్గబోమన్నారు. వందరోజుల పాలన పూర్తి చేసుకొని సెంచరీ కొట్టిన రేవంత్... ప్రస్తుతానికి సిక్స్‌లు భారీగానే ఉన్నాయి. అదే టైంలో డిఫెన్స్‌లో పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మొత్తానికి . అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన తీరు, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు పరామర్శించడం, మోడీతో సఖ్యత, గవర్నర్‌కు ఇచ్చిన గౌరవం, అసెంబ్లీలో ప్రతిపక్షాల పట్ల అనుసరించిన తీరు, పార్టీలో అందర్నీ కలుపుకొని వచ్చిన విధానం అన్నింటినీ చూసిన రాజకీయ పరిశీలకులు రేవంత్‌కు 80 శాతం మార్కులు వేయొచ్చని చెబుతున్నారు.అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. ఆ పార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధమవుతున్నారు.

## వంద రోజుల డెడ్ లైన్ ముగిసింది

- 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదు?
- ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందే
- బీఆర్ఎస్ చేసిన మోసాలు అన్నీ ఇన్నీ కావు
- ఒక్క బైక్ పై 126 గొర్రెలు ఎక్కించినట్లు రూ.కోట్లు వసూలు చేసిన చరిత్ర వాళ్లది : బండి సంజయ్

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చిన గడువు ఇయాల్టితో ముగిసింది. కానీ వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసింది. ఎన్నికల హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసిందని ఎంపి బండి సంజయ్ అన్నారు. . ఎందుకు అమలు చేయలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "వంద రోజుల్లోనే మహిళలకు ప్రతినెలా రూ.2500 లు ఇస్తామని మోసం చేశారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఇయ్యనేలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇయ్యలేదు. వృద్దులు, వితంతవులకు చేయూత కింద రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు? మరి మీకెందుకు ఓటేయాలని ప్రశ్నించారు.ప్రజాహిత యాత్రలో భాగంగా ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పంట మద్దతు ధర మోదీ ప్రభుత్వం వచ్చాకా పెరిగింది. యూరియా బ్యాగు అసలు ధర రూ.2500లు. అయితే సబ్సిడీ మీద మీకు 25నీ రూపాయలకే మోదీ ప్రభుత్వం అంది స్తోంది. రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ఎకరానికి 20వేల రూపాయలు వరకు సహాయం చేస్తున్నా రు. మోదీ ప్రధాని కాకుంటే రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. ఒక్కో రైతు మీద 20 వేల రూపాయలు అదనపు భారం పడుతుంది. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు. ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేయడం బాధాకరమని అన్నారు. .కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే ఢిల్లీలో మోదీ ప్రభుత్వం రావాలి. కరీంనగర్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే మీకు మేలు జరుగుతుంది. కాళేశ్వరం పేరు చెప్పి కేసిఆర్ లక్ష కోట్లు దొబ్బిండు.గొర్రెల స్కీమ్ పేరిట 500 కోట్ల రూపాయలు దొబ్బారు. కరీంనగర్ లో గడ్డి చెక్కామని 10 లక్షలు రూపాయలు బీఆర్ఎస్ నేతలు దొబ్బారని ఆరోపించారు.



## వంద రోజుల పాలనలో విఫలం

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
వంద రోజుల పాలనలో ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని హరీష్ రావు ఆరోపించారు. మూడు విచారణలు, ఆరు వేధింపులు అన్నట్లు కాంగ్రెస్ పాలన సాగిందని.. మొదటి సంతకం రుణమాఫీ అని మాట తప్పారని విమర్శించారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కుర్చీ ఎక్కడం మాత్రం రెండు రోజుల ముందు జరుపుకున్నారు కానీ గ్యారంటీలకు మొదటి క్యాబినెట్ లోనే చట్టబద్ధత తెస్తామని మాట తప్పారన్నారు. ప్రగతి భవన్ ను కూల్చుతాం నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ రోజు ఉప ముఖ్యమంత్రి గారు అందులో ఉంటున్నారని గుర్తుచేశారు. అసెంబ్లీ స్వరూపాన్ని మార్చేస్తా అన్నారు. ఇప్పటివరకు తట్టడం మట్టి కూడా తవ్వలేదన్నారు. రైతు భరోసా అన్నారు. మేమిచ్చే రైతు బంధును ఇప్పటివరకు పూర్తి చేయలేదు. రుణమాఫీ పై అతిగతి లేదు ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఆసరా పింఛన్లు పెంచుతామన్నారు ఉన్న పింఛన్లు సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం కేసీఆర్ చేస్తే, రేవంత్ రెడ్డి గారు



కరువు పెంచేందుకు పోటీపడుతున్నారని విమర్శఇంచారు. దేశమంతా కరువు ఉందని మాటలు చెబుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని.. కెసిఆర్ పాలనలో పచ్చడి పొలాలు కనిపిస్తే 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పాలనలో పంటలకు మంటలు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రం లో నిలబెడితే రేవంత్ రెడ్డి గారు శిథిలావస్థకు చేర్చుకున్నారు. కెసిఆర్ హయాంలో తాగునీటికి సాగునీటికి లోటు లేని పరిస్థితి ఉంటే, రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్ళకు కొరత లేని పరిస్థితి వచ్చిందని ఆవేన వ్యక్తం చేశారు. ఖమ్మం పట్టణంలో ప్రతి మూడు రోజులకు ఒకసారి నల్ల వస్తున్నదని చెబుతున్నారని కర్ణాటక నుండి తాగునీరు తేవడంలో పూర్తిగా వైఫల్యం పొందారని హరీష్ విమర్శంచారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215